www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 18 సెప్టెంబరు 2024
5
పశ్చిమ గోదావరి



పర్యాటక అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం
జిల్లా పర్యాటక శాఖ అధికారి ప్రభాకరరావు

ప్రజాశక్తి – భీమవరం

ఈ నెల 27 ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని 2023 – 24కు గాను ప్రకటించిన వివిధ అవార్డులకు అర్హులైన పర్యాటక సంబంధిత రంగాల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా పర్యాటక శాఖ అధికారి కెఎస్.ప్రభాకరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏటా మాదిరిగానే మొత్తం 38 విభాగాల నుంచి 41 పర్యాటక సంబంధిత రంగాల అవార్డుల కోసం దరఖాస్తులు చేసుకోవచ్చని చెప్పారు. దరఖాస్తులను ఎపి టూరిజం వెబ్‌సైట్ www.aptourism.gov.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని తెలిపారు. పూర్తిచేసిన వాటిని ఎపి టూరిజం అథారిటీ, 5వ ఫ్లోర్, స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్, ఆటోనగర్, విజయవాడలో ఈ నెల 22వ తేదీలోపు అందజేయాలని కోరారు. దీనికి సంబంధించి మరిన్ని వివరముల కోసం 6309942024 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

సీతారాం ఏచూరి ఆశయాలను..
ముందుకు తీసుకెళ్తాం



సంస్మరణ సభలో మాట్లాడుతున్న శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు, వేదికపై వివిధ పార్టీల నేతలు, ప్రముఖులు

సంస్మరణ సభలో ప్రతినబూనిన నేతలు

ఏచూరి జీవితం సమాజానికి ఆదర్శనీయం
శాసనమండలి ఛైర్మన్ మోషేనురాజు

ఏచూరి మరణం దేశానికి తీవ్ర నష్టం
ఎంఎల్ఎ అంజిబాబు

సమాజం కోసం అధ్యయనం చేసిన వ్యక్తి ఏచూరి
సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం

దేశం కన్న గొప్ప నాయకుల్లో ఒకరు సీతారాం ఏచూరి
సిపిఎం జిల్లా కార్యదర్శి బలరాం

ప్రజాశక్తి – భీమవరం

తన కోసం.. తన కుటుంబం కోసం.. తన భవిష్యత్తు కోసం ఆలోచించకుండా తుదిశ్వాస విడిచేవరకూ వామపక్ష పోరాటాలే ఊపిరిగా జీవించడమే కాకుండా ప్రజాస్వామ్య రక్షకుడు, రాజ్యాంగ పరిరక్షణ కోసం నిరంతరం పరితపించిన సీతారాం ఏచూరి ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని నేతలు ప్రతినబూనారు. తెలుగు గడ్డపై పుట్టి తెలుగుఖ్యాతిని ప్రపంచస్థాయిలో నిలిపిన మహోన్నత వ్యక్తి సీతారాం ఏచూరి మన మధ్య లేకపోవడం అత్యంత బాధాకరమని, ఆయన ఎంచుకున్న లక్ష్యానికి అనుగుణంగా ముందుకు సాగడమే నిజమైన నివాళి అని అన్నారు. స్థానిక ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో మంగళవారం సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంస్మరణ సభ సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సభకు సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం అధ్యక్షత వహించగా తొలుత ఏచూరి చిత్రపటానికి శాసనమండలి ఛైర్మన్ మోషేనురాజు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సంస్మరణ సభకు హాజరైన వివిధ రాజకీయ పక్షాల నేతలు, ప్రజాప్రతినిధులు ప్రముఖులు, వామపక్ష, లౌకికవాద పార్టీల నాయకులు, ప్రజాసంఘాలు, అభ్యుదయవాదులు, ప్రజలు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మోషేనురాజు మాట్లాడుతూ మహోన్నత యోధుడు సీతారాం ఏచూరి అని అన్నారు. ఆయన జీవితం సమాజానికి ఆదర్శనీయమని కొనియాడారు. దేశంలో ప్రతిష్టాత్మకమైన జవహర్‌లాల్‌నెహ్రూ యూనివర్సిటీకి మూడుసార్లు విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన ఘనత ఆయన సొంతమన్నారు. యువత రాజకీయాల్లోకి రావాలని, సమాజాభివృద్ధికి తోడ్పడాలని ఏచూరిని ఆదర్శంగా తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. డబ్బు రాజకీయాలను ధ్వంసం చేసినప్పుడే దేశ అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రజానాట్యమండలి కళాకారులు చైతన్యప్రసాద్, పీక్ వలీ గీతాలను ఆలపించారు. సభలో సిపిఎం సీనియర్ నాయకులు జుత్తిగ నరసింహమూర్తి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.కళ్యాణి, బి.వాసుదేవరావు, చింతకాయల బాబూరావు, కేతా గోపాలన్, కర్రి నాగేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు జక్కంశెట్టి సత్యనారాయణ, ఎం.వైకుంఠరావు పాల్గొన్నారు.

సమాజం కోసం అధ్యయనం సీతారాం ఏచూరి ప్రత్యేకత
సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం



చిన్న వయసులోనే ఉద్యమంలో బాటపట్టి దేశంలోనే అగ్ర నాయకునిగా ఎదిగిన ఘనత సీతారాం ఏచూరిది. పార్లమెంట్ లోపల ప్రజా సమస్యలపై గళమెత్తి ప్రభుత్వాలను ప్రశ్నించడమే కాదు, పార్లమెంట్ బయట కూడా ప్రజా పోరాటాలు జమిలిగా చేసి ఎన్నో పోరాటాలు నిర్మించిన వ్యక్తి ఏచూరి. 2007 నుంచి 2015 వరకూ పార్లమెంటులో ప్రజల తరపున పోరాడి ఉత్తమ పార్లమెంటేరియన్‌గా పేరొందారు. ఉపాధి హామీ చట్టం, గిరిజనులకు అటవీ హక్కుల చట్టం తీసుకురావడంలో ఏచూరి కృషి ఎనలేనిది. సమాజం కోసం అధ్యయనం చేసిన వ్యక్తి సీతారాం ఏచూరి. దేశంలోనే కాదు అంతర్జాతీయంగా అన్ని కమ్యూనిస్టు పార్టీలనూ, కమ్యూనిజాన్ని నిర్మించడానికి ప్రపంచవ్యాప్తంగా ఏచూరి ఎంతో కృషి చేశారు.

ఏచూరి మరణం దేశానికి తీవ్ర నష్టం
భీమవరం ఎంఎల్ఏ పులపర్తి రామాంజనేయులు



పోరాటాన్ని ఊపిరిగా చేసుకొని తుదిశ్వాస వరకూ ఉద్యమించిన మహా పోరాట యోధుడు సీతారాం ఏచూరి. అనర్గళంగా ఏడు భాషల్లో మాట్లాడగల ధీరుడు, అణగారిన ప్రజల సంక్షేమం కోసం చివరి వరకూ పోరాడిన మహోన్నత వ్యక్తి ఏచూరి. సమస్య పట్టుకుంటే పరిష్కారం అయ్యేంత వరకూ పట్టువిడకుండా పరిష్కారానికి పాటుపడే వ్యక్తి సీతారాం ఏచూరి మరణం సిపిఎంకే కాదు, దేశానికే తీరని లోటు.

దేశం కన్న గొప్ప నాయకుల్లో ఒకరు ఏచూరి
సిపిఎం జిల్లా కార్యదర్శి బలరాం



దేశ రాజకీయాల్లో గుర్తించదగ్గ నాయకుల్లో సీతారాం ఏచూరి ఒకరు. దేశం కన్న నాయకుల్లో మహోన్నత వ్యక్తుల్లో ఏచూరి ఒకరు. సమాజానికి ఆయన మరణం తీరనిలోటు. ఇప్పటివరకూ జెఎన్‌యులో మాజీ విద్యార్థి భౌతికకాయం ఉంచలేదు. అయితే ఏచూరి మేధస్సును గుర్తించి ఆ గౌరవాన్ని ఇవ్వడం గర్వకారణం. రాష్ట్ర విభజన సమయంలో చివరి వరకూ పార్లమెంట్లో సమైక్యాంధ్ర కోసం పోరాడిన వ్యక్తి ఏచూరి. కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దు చేసినప్పుడు కాశ్మీర్‌లో పర్యటించేందుకు ప్రభుత్వం అంగీకరించకపోతే సుప్రీంకోర్టుకు వెళ్లి ఆ ప్రాంతంలో పర్యటించి ప్రజల బాధలు తెలుసుకున్న వ్యక్తి ఏచూరి.

ప్రజ్ఞాశాలి సీతారాం ఏచూరి
టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి



దేశ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించిన బహుముఖ ప్రజ్ఞాశాలి సీతారాం ఏచూరి. రాజ్యసభలో ఎన్నో విషయాలపై పోరాడడం అభినందనీయం. బడుగు బలహీన వర్గాలతోపాటు కార్మికులు, కర్షకుల సమస్యలపై నిస్వార్థంగా పోరాడిన వ్యక్తి సీతారాం ఏచూరి. ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలి.

సమాజం కోసం ఆలోచించిన వ్యక్తి ఏచూరి
జనసేన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు



ఇందిరాగాంధీని చిన్న వయస్సులోనే ఎదుర్కొన్న మేధావి ఏచూరి. అలాంటి నాయకుడిని దేశం కోల్పోవడం బాధాకరం. ఆయన ఆలోచనావిధానం ఎంతో గొప్పది. చివరి నిమిషం వరకూ సమాజానికి ఏ విధంగా ఉపయోగపడాలనే ఆలోచించారు. ఆయన భౌతికాయాన్ని వైద్య కళాశాలకు అప్పగించడం గొప్ప విషయం.

ఏచూరిని స్ఫూర్తిగా తీసుకోవాలి
సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు



ఉన్నత వర్గంలో పుట్టిన సీతారాం ఏచూరి తనకోసం కాకుండా శ్రమజీవులు, అణగారిన వర్గం కోసం నిరంతరం పోరాడారు. ఏచూరి మృతి దేశంలో వామపక్ష ఉద్యమానికి తీరనిలోటు. రాజ్యాంగం సంక్షోభంలో పడింది. కుల మతాలకతీతంగా రాజ్యంగ పరిరక్షణకు ఏచూరి పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలి. సమైక్యత, సమగ్రత పరిరక్షణకు కృషి చేయాలి. అప్పుడే ఏచూరికి నిజమైన నివాళులర్పించినవారమవుతాం.

చిరస్మరణీయులు ఏచూరి
కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పి.హరికుమార్‌రాజు



ఉపాధి హామీ చట్టం, సమాచార హక్కు చట్టం తీసుకురావడానికి ఏచూరి కృషి ఎనలేనిది. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని పిసిసి అధ్యక్షురాలు షర్మిల తో ఢిల్లీలో ఏచూరిని కలిశాం. నేను ఆంధ్రా వాడినే అని, ప్రత్యేక హోదా కోసం కలిసి పని చేస్తానని చెప్పారు. అటువంటి వ్యక్తి మృతి బాధాకరం.

వామపక్ష ఉద్యమానికి తీవ్ర నష్టం
ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి లంకా కృష్ణమూర్తి



ఏచూరి మరణం వామపక్ష ఉద్యమానికి నష్టదాయకం. ప్రజా సమస్యల పరిష్కారానికి ఏచూరిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలి. అదే ఏచూరికి నిజమైన నివాళులు.

అజాత శత్రువు ఏచూరి
సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చింతకాయల బాబూరావు



ఏచూరి మృతి పట్ల ప్రపంచదేశాలు ఘనంగా నివాళులర్పించాయి. మిత్రులు, శత్రువులు కూడా దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఏచూరి అజాత శత్రువు అనడానికి ఇది నిదర్శనం. పేదల సమస్యల పరిష్కారం కోసం జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తి. కేంద్రంలో బిజెపి అనుసరిస్తున్న విధానాల పట్ల ఏచూరి తనదైన శైలిలో పార్లమెంట్లో ఎండగట్టిన తీరు మాటల్లో చెప్పలేనిది.

25న ఆర్ఎస్ సంస్మరణ సభ
సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జెఎన్‌వి.గోపాలన్



సిపిఎం సీనియర్ నేత, మాజీ ఎంఎల్‌ఎ రుద్రరాజు సత్యనారాయణరాజు (ఆర్ఎస్) సంస్మరణ సభ ఈ నెల 25న భీమవరంలో నిర్వహిస్తున్నాం. జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో, ప్రజా ఉద్యమాల్లో ఆర్ఎస్ అందించిన సేవలు ఎనలేనివి. ఆర్ఎస్ అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ సంస్మరణ సభ నిర్వహించనున్నాం. ఈ సభకు అందరూ ఆహ్వానితులే. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావుతోపాటు అగ్రనేతలు, వివిధ రాజకీయ పార్టీల ముఖ్యనేతలు హాజరుకానున్నారు.


రోడ్డు ఊడుస్తున్న కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మ, కలెక్టర్ నాగరాణి

చెత్త రహితంగా తీర్చిదిద్దాలి
కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మ

ప్రజాశక్తి – భీమవరం

చెత్త రహిత భారతదేశ నిర్మాణమే లక్ష్యంగా అందరూ భాగస్వామ్యులు కావాలని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ అన్నారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ సర్కిల్‌లో నిర్వహించిన 'స్వచ్ఛతా హి సేవా' ప్రారంభ కార్యక్రమానికి సహాయ మంత్రి శ్రీనివాస్‌వర్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్‌పి అద్నాన్ నయీమ్ అస్మీ, భీమవరం ఎంఎల్ఎ పులపర్తి రామాంజనేయులు, ఉండి ఎంఎల్ఎ కనుమూరి రఘురామకృష్ణంరాజు పాల్గొన్నారు. తొలుత వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులతో ఏర్పాటు చేసిన మానవహారంలో పాల్గొని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం అంబేద్కర్ సర్కిల్ వద్ద రైల్వే అండర్ పాస్ పక్క రోడ్డులో చీపుర్లు చేతబట్టి చెత్తను శుభ్రం చేసి, డస్ట్ బిన్స్‌లో వేశారు. ఈ సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్‌వర్మ మాట్లాడారు. ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు పెద్దఎత్తున కార్యక్రమాల్లో పాల్గొని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు తోడ్పడాలన్నారు. జిల్లా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ సమాజం పరిశుభ్రంగా ఉంటేనే అభివృద్ధి, ఆరోగ్యం సాధ్యమన్నారు. భీమవరం ఎంఎల్ఎ పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ అపరిశుభ్రంపై యుద్ధం చేయాలన్నారు. అపరిశుభ్రత కారణంగా భవిష్యత్ తరాలకు తీవ్ర నష్టం కలుగుతుందన్నారు. ఉండి ఎంఎల్ఎ కనుమూరు రఘురామకృష్ణంరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన మరుగుదొడ్ల కార్యక్రమం తలమానికంగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్‌పి అద్నాన్ నయీమ్ అస్మీ, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్‌రెడ్డి, జిల్లా అడిషనల్ ఎస్‌పి వి.భీమారావు, డిఎస్‌పి జయసూర్య, మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రరెడ్డి, జిల్లా గ్రామ వార్డు సచివాలయ అధికారి కెసిహెచ్.అప్పారావు, జిల్లా ఆర్‌డబ్ల్యుఎస్ అధికారి బి.నాగేశ్వరరావు, తహశీల్దార్ రావి రాంబాబు, శ్రీవిజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి పాల్గొన్నారు.


ఆర్ఎస్ చిత్రపటానికి జోహార్లు అర్పిస్తున్న నేతలు

మహోన్నత వ్యక్తి ఆర్ఎస్

ప్రజాశక్తి – మొగల్తూరు

బడుగు బలహీన అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేసిన మహోన్నత వ్యక్తి రుద్రరాజు సత్యనారాయణ రాజు (ఆర్ఎస్) అని పలువురు పార్టీ నాయకులు అన్నారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో మంగళవారం ఆర్ఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. అతి చిన్న వయసులోనే ప్రజా సమస్యలను అవగాహన చేసుకుని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన వ్యక్తి ఆర్ఎస్ అన్నారు. ఆయన లేనిలోటు పార్టీకి తీరనిదని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఎడ్ల చిట్టిబాబు, కొత్త విజయకుమార్, వీర పాండు రంగారావు, కొత్తపల్లి నాగరాజు, ఆదూరి సాంబమూర్తి, బజారు జట్టు కార్మికులు పాల్గొన్నారు.


గణేషుని నిమజ్జనంలో హిందువులతోపాటు భాగస్వాములైన ముస్లిములు, దళితులు

మతసామరస్యానికి ప్రతీకగా గణేష్ ఉత్సవం

ప్రజాశక్తి – వీరవాసరం

గతంలో ఎన్నడూ లేని విధంగా వీరవాసరంలో గణేష్ ఉత్సవాలు మతసామరస్యానికి ప్రతీకగా సాగుతున్నాయి. మంగళవారం బొక్కావారివీధిలో గణేష్ నిమజ్జనం కార్యక్రమంలో హిందువులతో ముస్లిములు, దళితులు భాగస్వాములయ్యారు. ఈ ప్రాంతంలో ముస్లిములు, హిందువులు, దళితులు స్నేహపూర్వక జీవన విధానంతో కుటుంబ సభ్యులుగా కలిసి జీవిస్తారు. జాతీయ రహదారి గుండా సాగిన ఈ ఊరేగింపులో వాహనాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఊరేగింపు అగ్రభాగంలో ముస్లిములు ఉండి వాహనాలను క్రమబద్ధీకరించారు. ఇక్కడ ముస్లిములు నిర్వహించే పీర్ల పండుగ నిర్వహణకు హిందువులు కూడా భాగస్వాములు కావడం అనాదికాలం నుంచి ఆనవాయితీగా వస్తోంది. అదేవిధంగా ఈసారి గణేష్ ఊరేగింపులో ముస్లిములు, దళితులు భాగస్వాములు కావడంతో స్థానికంగా వర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఆదర్శ ప్రజా నాయకుడు సీతారాం ఏచూరి

ప్రజాశక్తి – తాడేపల్లిగూడెం

ఆదర్శ ప్రజా నాయకుడు, ఉత్తమ పార్లమెంటేరియన్, దేశంలో గొప్ప కమ్యూనిస్టు యోధుడు సీతారాం ఏచూరి అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం పేర్కొన్నారు. సీతారాం ఏచూరి సంస్మరణ సభ సిపిఎం పట్టణ కార్యదర్శి కర్రి నాగేశ్వరరావు అధ్యక్షతన మంగళవారం స్థానిక బ్రహ్మానందరెడ్డి మార్కెట్ వద్ద నిర్వహించారు. ఈ సభకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం, సిపిఎం జిల్లా సెక్రటేరియట్ సభ్యులు చింతకాయల బాబూరావు హాజరై సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం, జిల్లా సెక్రటేరియట్ సభ్యులు చింతకాయల బాబూరావు మాట్లాడుతూ ప్రస్తుత సిపిఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శిగా ఉన్న ఏచూరి ఈ నెల 12వ తేదీన అనారోగ్యంతో ఆసుపత్రిలో మృతి చెందారని తెలిపారు. దేశ రాజకీయాల్లో ముఖ్యపాత్ర పోషించి ప్రజా ఉద్యమాలకు దిక్సూచిగా నిలిచారన్నారు. ఏచూరి రెండు సార్లు రాజ్యసభ సభ్యునిగా దేశంలో సామాన్య ప్రజలు రైతులు, శ్రామికులు, కార్మికులు ఎదుర్కొనే అనేక సమస్యలను పార్లమెంటులో తనదైన శైలిలో లేవనెత్తేవారని గుర్తుచేశారు. విద్యార్థి దశలోనే దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా ఉన్న జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీకి విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా వరుసగా మూడు సార్లు ఎన్నికైన ఏకైక నాయకుడు సీతారాం ఏచూరి అని కొనియాడారు. ఏచూరి మరణం దేశంలో ప్రజా ఉద్యమాలకు, వామపక్షాలకు, లౌకికవాద పార్టీలకు తీరనిలోటని పేర్కొన్నారు. ఈ దేశ ప్రజల పక్షాన మాట్లాడడానికి, పోరాడడానికి తన విద్యార్థి జీవితంలో అంకితమైన సీతారాం ఏచూరి తుది శ్వాస విడిచే వరకూ అదే బాటలో నడిచారని తెలిపారు. సీతారాం ఏచూరి ప్రజా ఉద్యమాల్లో చేసిన కృషిని స్మరించుకోవడం మన కర్తవ్యంగా భావించాలన్నారు. ఈ సంస్మరణ సభకు సిపిఎం పెంటపాడు మండల కన్వీనర్ చిర్ల పుల్లారెడ్డి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిరపరపు రంగారావు, సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు జవ్వాది శ్రీను, కరెడ్ల రామకృష్ణ, సత్తి కోదండ రామిరెడ్డి, చల్లా చంద్రరావు, గొన్నాబత్తుల నాగేశ్వరరావు, పైలు చిన్నా, మేట్రెడ్డి రమణ, నరమాల కృష్ణ, కుంచంగి నానాజీ, పులిమంతుల రమణ, యడవల్లి వెంకట దుర్గారావు, పతివాడ నాగేంద్రబాబు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 ప్రారంభం

ప్రజాశక్తి – భీమవరం

పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 2.0 పథకాన్ని ప్రధాని మోడీ మంగళవారం ప్రారంభించారు. పట్టణ ప్రాంత పేదల కోసం పిఎంఎవై అర్బన్, గ్రామీణ ప్రాంతాల కోసం పిఎంఎవై గ్రామీణ పథకాలను ప్రవేశపెట్టారు. లబ్ధిదారులకు ఇళ్లు పంపిణీ చేశారు. ఒడిషా రాష్ట్రంలో అత్యంత వేడుకగా జరిగిన ఈ కార్యక్రమాన్ని జిల్లాలో ప్రత్యక్ష ప్రసారం చేశారు. పిఎంఎవై ప్రారంభ కార్యక్రమాన్ని కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఒ జె.ఉదయ భాస్కరరావు తిలకించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్‌వర్మ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్‌రెడ్డి, డిఆర్ఒ జె.ఉదయ భాస్కరరావు, హౌసింగ్ ఇన్‌ఛార్జి పిడి.పిచ్చయ్య, మెప్మా, బిజెపి జిల్లా అధ్యక్షులు నార్ని తాతాజీ, బిజెపి నాయకులు కోమటి రవికుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

జువ్వలపాలెంలో పోలీసు పికెట్



జువ్వలపాలెంలో పహారా కాస్తున్న పోలీసులు

వినాయక నిమజ్జనంలో ఇరువురి మధ్య ఘర్షణ

దళిత యువకునిపై దాడి

ఫణివర్మపై చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల రాస్తారోకో

ప్రజాశక్తి – కాళ్ల

జువ్వలపాలెం గ్రామంలో పోలీసు పికెట్ ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ ఎన్.శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. జువ్వలపాలెం గ్రామంలో వినాయక నిమజ్జనంలో సోమవారం రాత్రి ఇద్దరి మధ్య జరిగిన తగాదా తారా స్థాయికి చేరిన విషయం తెలిసిందే. కాళ్లకూరు గ్రామానికి చెందిన ఈదా యాకోబు జువ్వలపాలెం గ్రామంలో ఓ హోటల్లో పని చేస్తున్నాడు. వినాయక ఊరేగింపు సమయంలో ఈదా యాకోబు, ఫణి వర్మ మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలో దెబ్బలు తిన్న వ్యక్తి దళిత యువకుడు. ఈ మేరకు అతనికి సంబంధించిన వారు, దళిత సంఘాల నేతలు రాష్ట్ర రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. దీంతో గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోవడంతో ప్రయాణికులు అవస్థలు పడ్డారు. అనేకసార్లు సమస్య పరిష్కారానికి పోలీసులు, పలువురు నాయకులు చర్చలు జరిపినా దళిత నాయకులు రాజీకి అంగీకరించలేదు. ఎఎస్‌పి భీమారావు, డిఎస్‌పి జయసూర్య, ఆకివీడు సిఐ జగదీశ్వరరావు, కాళ్ల, ఆకివీడు, భీమవరం వన్‌టౌన్, టు టౌన్ ఎస్‌ఐలు, పోలీసులు పోలీసు బలగాలతో ఆందోళన కారులపై లాఠీఛార్జీ చేశారు. దాడి చేసిన పి.ఫణి వర్మపై చర్యలు తీసుకోవాలని బాధితుడు యాకోబు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో దళిత సంఘాలు ఆందోళన విరమించారు. రెండు సామాజిక తరగతుల మధ్య ఎటువంటి గొడవలు జరగకుండా ఉండేందుకు, సోమవారం రాత్రి నుంచి పోలీసు పికెట్ ఏర్పాటు చేశారు. మంగళవారం ఆకివీడు సిఐ జగదీశ్వరరావు, పెనుగొండ సిఐ రాజేష్ జువ్వలపాలెం గ్రామాన్ని సందర్శించారు.

యాకోబుకు దళిత సంఘాల నేతల పరామర్శ

జువ్వలపాలెంలోని రెస్టారెంట్లో పనిచేస్తున్న ఈదా యాకోబును అగ్రకులానికి చెందిన ఓ వ్యక్తి అన్యాయంగా కొట్టాడని, ఇది సరికాదని దళిత సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. కాళ్లకూరులో ఎస్‌సి, ఎస్‌టి, బిసి బాహుజన సమైక్య జిల్లా సెక్రటరీ గుడిసె అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో యాకోబును మంగళవారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ కోనా జోషప్, ఎస్‌సి నాయకులు తల్లూరి రాజ్‌కుమార్, మర్రి కృపాదానం, కోనా రంజిత్, బుంగా ఆదామ్, రాజకుమార్, మోహన్, మోషే, చందు, ఇశ్రాయేలు, విన్నుబాబు, భోగేషు, చింటూ పాల్గొన్నారు.

దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

జువ్వలపాలెంలో సోమవారం రాత్రి ఘర్షణకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ సమైక్య రాష్ట్ర అధ్యక్షులు సోడదాసి గంగయ్య మంగళవారం పేర్కొన్నారు. ఎస్‌సి సామాజిక తరగతికి చెందిన వ్యక్తిపై దాడి చేసిన వారందరినీ చట్ట ప్రకారం చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎస్‌సి, ఎస్‌టి, అట్రాసిటీ కేసులో దర్యాప్తు పూర్తిస్థాయిలో చేయాలన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు ఏ అన్యాయం జరిగినా చూస్తూ ఊరుకోబోమన్నారు.

ఎస్‌సి, ఎస్‌టి, అట్రాసిటీ కేసు నమోదు

కాళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో జువ్వలపాలెం గ్రామానికి చెందిన నలుగురిపై ఎస్‌సి, ఎస్‌టి, అట్రాసిటీ కేసు నమోదు చేశామని ఎస్ఐ ఎన్.శ్రీనివాసరావు తెలిపారు. కాళ్లకూరు గ్రామానికి చెందిన ఈదా యాకోబు జువ్వలపాలెంలో భార్గవ్ రెస్టారెంట్లో వంట మేస్త్రీగా పనిచేస్తున్నాడు. సోమవారం రాత్రి ఫణి వర్మ, మరో ముగ్గురు కొట్టి, కులం పేరుతో తిట్టినట్లు ఈదా యాకోబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

నేడు ఏలూరు రానున్న డిజిపి

ప్రజాశక్తి – ఏలూరు స్పోర్ట్స్

ఏలూరు నగరానికి డిజిపి ద్వారకాతిరుమలరావు బుధవారం రానున్నారు. ఏలూరు రేంజ్ కార్యాలయంలో ఏలూరు రేంజ్ ఐజి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో ఆరు జిల్లాల ఎస్‌పిలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించనున్నారు. దీనిలో భాగంగా రేంజ్ పరిధిలో నేరాల అదుపు, నేరాల వివరాలు పూర్తిగా అడిగి తెలుసుకోనున్నారు. నేరాల నిర్మూలనకు పూర్తి స్థాయిలో ఏయే చర్యలు చేపట్టాలనే దానిపై డిజిపి దిశానిర్దేశం చేయనున్నట్లు సమాచారం.

పౌష్టికాహారంపై అవగాహన అవసరం

భీమవరం టౌన్ : గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారంపై అవగాహన కలిగి ఉండాలని భీమవరం ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఒ లక్ష్మీకాంతం అన్నారు. మంగళవారం స్థానిక గునుపూడిలోని గొల్లలకోడి వారి పేటలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిడిపిఒ మాట్లాడుతూ మహిళలు యుక్త వయసునుంచే పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. దీనివల్ల గర్భిణి సమయంలో ఆరోగ్యకరమైన శిశువులు జన్మిస్తారని, దీంతో ఆల్బీభృతికి మందిలని అన్నారు. పౌష్టికాహారంపై ప్రతి సెంటర్లోను అవగాహన కల్పించాలని సూచించారు. స్థానికంగా ఉన్న గర్భిణులు, మహిళలు, బాలింతలు హాజరయ్యారు. సూపర్వైజర్ సరళ పాల్గొన్నారు.

మొగల్తూరు : క్రమం తప్పకుండా పౌష్టికాహారాన్ని తీసుకుంటే ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి సూచించారు. మండలంలోని కాళీపట్నం తూర్పులో మంగళవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాలను అంగన్వాడీ సిబ్బంది ఘనంగా నిర్వహించారు. పిల్లలకు నులిపురుగుల నివారణా మాత్రలు వేశారు. ఆయా కార్యక్రమాల్లో అంగన్వాడీలు ఎస్.సారమ్మ, ఆరోగ్యశాఖ సిబ్బంది నీరజ, గణనాధ్, రామకృష్ణ ఉన్నారు.

కుష్టు వ్యాధిగ్రస్తులకు రగ్గులు పంపిణీ

భీమవరం టౌన్ : ప్రముఖ వ్యాపారవేత్త వేగేశ్న కృష్ణంరాజు కుమారుడు కీర్తిశేషులు వేగేశ్న శ్రీరామరాజు జ్ఞాపకార్థం మంగళవారం భీమవరం టైన్ సెంటర్లోని 126 మంది కుష్టువ్యాధి గ్రస్తులకు రగ్గులు అందించామని నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి తెలిపారు. శ్రీరామరాజు మరణించి ఐదేళ్ల గడిచిందని, గతించిన వారి పేరిట వారి తల్లిదండ్రులు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ స్వచ్ఛ హి కార్యక్రమంలో పాల్గొన్న 600 మంది విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్లు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుష్టు వ్యాధి కాలనీ అధ్యక్షులు వీర్రాజు, కృష్ణంరాజు, కుటుంబ సభ్యులు వేగేశ్న రవి పాల్గొన్నారు.

పెదమల్లం సర్పంచి విజయలక్ష్మి టిడిపిలోకి..

ఆచంట : పెదమల్లం గ్రామానికి చెందిన వైసిపి సర్పంచి దిరిశాల విజయలక్ష్మి టిడిపిలోకి చేరారు. ఈ సందర్భంగా మంగళవారం కొమ్ముచిక్కాలలో ఎంఎల్ఎ పితాని సత్యనారాయణ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం ఎంఎల్ఎ పితాని సత్యనారాయణను పూలబొకే అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి కొండేటి వీరస్వామి, అడిమూలం సత్యనారాయణ, శ్రీనివాస్ ఉన్నారు.

విద్యార్థులను ఇన్నోవేటివ్‌గా తీర్చిదిద్దాలి

భీమవరం : విశ్వకర్మ స్ఫూర్తితో విద్యార్థులను ఇన్నోవేటివ్‌గా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కోరారు. స్థానిక జిల్లా కలెక్టరేట్‌లో దైవిక వాస్తుశిల్పి, విరాట్ విశ్వకర్మ జయంతి వేడుక ఘనంగా జరిగింది. జిల్లా బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో మంగళవారం జరిగిన ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్య అతిథిగా హాజరై భగవాన్ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భగవాన్ విశ్వకర్మ విశ్వసృష్టికర్త అని పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో విశ్వకర్మ ఆరాధన అనాదిగా వస్తున్న ఆచారమని అన్నారు. డిఆర్ఒ జె.ఉదయ భాస్కరరావు, జిల్లా విశ్వ బ్రాహ్మిన్ సాధికార సమితి ఫార్మెంట్ కన్వీనర్ ఆకొల్లు సత్తిబాబు, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి జివిఎస్ఎస్‌కె.గణపతి రావు పాల్గొన్నారు.

జెడ్‌పి పాఠశాల పరిశీలన

ఉండి: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న అభివృద్ధి పనులను మంగళవారం ఉండి ఎంఎల్ఎ రఘురామకృష్ణరాజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో అభివృద్ధి పనులను తమ పార్టీ నాయకులు ఎక్కడా రాజీ పడకుండా నిర్వహిస్తున్నారని, పాఠశాలలో విద్యార్థులకు బల్లలు, కుర్చీలు అవసరం ఏమేరకు ఉన్నదో అడిగి తెలుసుకున్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా వావిలాల జయంతి

తణుకు : సాహితీ సామ్రాజ్యం, తెలుగు భాషా సాంస్కృతిక కళావేదిక ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక శ్రీమోడల్ స్కూల్ ప్రాంగణంలో పద్మభూషణ్ వావిలాల గోపాలకృష్ణయ్య జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాహితీ సామ్రాజ్యం అధ్యక్షులు తాడినాడ భాస్కరరావు మాట్లాడుతూ తెల్ల 'సేవల్' తరింపిన ఆంధ్ర ప్రజావ్యవహార జ్యాల వావిలాల అని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వావిలాల జీవిత చరిత్రపై వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అనంతరం స్కూల్ ప్రిన్సిపల్ లొల్ల దుర్గపద్మజని నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. అధ్యాపకులు భాస్కరశాస్త్రి పద్మప్రియ, గాదంశెట్టి వెంకటలక్ష్మి, కప్పగంతుల సత్యవాగ్మిని, గుజ్జు సంపత్ పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

తణుకు : ఈనెల 10వ తేదీ నుంచి 14వ తేదీ వరకు అనంతపురం జిల్లా హిందూపూర్ పట్టణంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ అండర్-15 బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో వివేకానంద గ్లోబల్ స్కూల్ తణుకుకు చెందిన క్రీడాకారులు సమ్మెట హేమంత్‌శ్రీ, మాన్ మనోజ్ఞలు అత్యంత ప్రతిభ కనబర్చి విజేతలుగా నిలిచారని వివేకానంద గ్లోబల్ స్కూల్ సెక్రటరీ, కరస్పాండెంట్ చిట్టూరి దీనాసాయి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమ్మెట హేమంత్‌శ్రీ అండర్-15 బాలుర డబుల్స్ విభాగంలో బంగారు పతకం, బాలుర సింగిల్స్ విభాగంలో రజిత పతకం, మాన్ మనోజ్ఞ బాలికల డబుల్స్ విభాగంలో బంగారు పతకం, మిక్సిడ్ డబుల్స్ విభాగంలో బంగారు పతకం సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్టుగా తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు శిక్షణ ఇచ్చిన కోచ్‌లు ఎస్.సతీష్‌బాబు, యు.సుదర్శన్‌లను ఎస్‌కెఎస్‌డి కళాశాల జాయింట్ సెక్రటరీ చిట్టూరి వెంకటకృష్ణారావు, వివేకానంద గ్లోబల్ స్కూల్ ప్రిన్సిపల్ ఆర్.రఫీ, జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చిట్టూరి సత్యఉషారాణి, సెక్రటరీ మెంటే వంశీకృష్ణలు అభినందనలు తెలియజేసి, జాతీయస్థాయి పోటీల్లో విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు.

ఘనంగా ఓజోన్ దినోత్సవం

పెనుగొండ : ఆదికవి నన్నయ యూనివర్సిటీ జాతీయ సేవా పథకం ఇచ్చిన సూచనల ప్రకారం జాతీయ సేవా పథకం, ఎకో క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేకమైన మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎస్‌వికెపి డాక్టర్ కెఎస్.రాజు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వైవిఐ.అప్పారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరం ప్రకృతిని, పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. క్లబ్ కన్వీనర్ డాక్టర్ కె.శ్రీలక్ష్మి ప్రపంచ ఓజోన్ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. టి.దివాకర్, ఆర్‌ఎస్.శ్రీనివాస్, పి.మీరయ్య పాల్గొన్నారు.

తణుకు : ఏక్ పేడ్ మా కే నామ్‌లో భాగంగా కళాశాలలో ఎన్ఎస్ఎస్, కళాశాల వృక్షశాస్త్ర విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. స్వచ్ఛతా హి సేవలో భాగంగా కళాశాల ఆవరణను అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు కలిసి శుభ్రం చేశారు. కళాశాల పూర్వ విద్యార్థి నల్లా నరసింహమూర్తి కళాశాలలో మొక్కలు నాటే నిమిత్తం రూ.5వేలు ఇవ్వగా, మానవతా సంస్థ వారు 30 మొక్కలను అందించారు.

అన్న సమారాధనకు ఆర్థిక సాయం

కాళ్ల: హైదరాబాద్ కూకట్‌పల్లి అడ్డగుట్ట రూట్-106లో వినాయక చవితి వేడుకల అన్న సమారాధనకు దాట్ల శ్రీదేవి ట్రస్టు అధినేత దాట్ల వెంకట రామరాజు ఆర్థిక సాయం అందించేందుకు ముందుకు వచ్చారు. కాళ్లకూరు గ్రామానికి చెందిన దాట్ల శ్రీదేవి మెమోరియల్ ట్రస్ట్ అధినేత దాట్ల వెంకట రామరాజు వ్యాపారరీత్యా హైదరాబాద్‌లో ఉంటున్నారు. అక్కడ జరిగిన వినాయక చవితి వేడుకలకు తన వంతుగా 400 మందికి అన్న సమారాధనకు ఆర్థిక సహాయం అందించారు. 5 కేజీల వినాయకుడి లడ్డూను రూ.50 వేలకు వేలం పాటలో దక్కించుకున్నారు. వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు దాత దాట్ల వెంకట రామరాజుని ఘనంగా సత్కరించారు.


లడ్డు అందుకుంటున్న వెంకట రామరాజు

పశువుల దాణా పంపిణీ

ఆచంట : జిల్లా పశుసంవర్థక శాఖ ఆధ్వర్యంలో లంకలోని రైతులకు 40 టన్నుల పశువుల దాణాలను ఎంఎల్ఎ పితాని సత్యనారాయణ తనయుడు వెంకట్ అందజేశారు. మంగళవారం మండలంలోని భీమలాపురంలో పశువుల దాన పంపిణీ నిర్వహించారు. పెదమల్లం లంక 9 టన్నులు, అనగ్గారిలంక 11 టన్నులు, అయోధ్య లంక 9 టన్నులు, పెదమల్లం మర్రిమూలలంక మూడు టన్నులు, కోడేరు లంక నాలుగు టన్నులు, భీమలాపురం లంక 6 టన్నులు పంపిణీ చేసినట్లు తెలిపారు.

జాతీయ నులిపురుగుల నిర్మూలనా కార్యక్రమం

పలుచోట్ల అల్బెండజోల్ మాత్రలు పంపిణీ

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

జాతీయా నులిపురుగుల నిర్మూలనా కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని వెంకటరామన్నగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రభుత్వ, ప్రయివేటు స్కూల్స్, అంగన్వాడీ కేంద్రాలు, హాస్టల్స్, కాలేజీలలో మధ్యాహ్న భోజనం అనంతరం విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసినట్లు వెంకట్రామన్నగూడెం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కె.లక్ష్మీకాంతం తెలిపారు. మొత్తం 17,779 డోసులు లక్ష్యంగా 17,458(98.20శాతం) డోసులు వేయడం జరిగిందని, మిగిలిన 321(1.8శాతం) డోసులు ఈనెల 25వ తేదీన జరగబోవు మోపప్ రౌండ్లో వేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. అంబేద్కర్ గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు మంగళవారం అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెదతాడేపల్లి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ బి.రాజారావు, ఆశావర్కర్ నవరత్న పాల్గొన్నారు.


వీరవాసరం : విద్యార్థులకు మాత్రలు వేస్తున్న సర్పంచి మంగతాయారు


పాలకొల్లు : స్థానిక ఎఎస్ఎన్ఎం ప్రభుత్వ అటానమస్ కళాశాలలో 'నేషనల్ డి వార్మింగ్ డే' సందర్భంగా కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థులకు ప్రిన్సిపల్ డాక్టర్ టి.రాజరాజేశ్వరి, స్థానిక ప్రైమరీ హెల్త్ సెంటర్ ఎఎన్ఎం వెంకటలక్ష్మి, వారి బృందం అల్బెండజోల్ టాబ్లెట్లను సుమారు వందమంది విద్యార్థులకు వేశారు. మిగిలిన విద్యార్థులకు ఈనెల 25వ తేదీన అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జువాలజీ అధ్యాపకులు డాక్టర్ ఎం.రామకృష్ణ, డాక్టర్ వి.విజయలక్ష్మి, హెల్త్ కేర్ కన్వీనర్ పి.జ్యోత్స్నశ్రీ, డి.హెప్సీ రాణి పాల్గొన్నారు.

వీరవాసరం : జాతీయ నులిపురుగుల నివారణా కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల వ్యాప్తంగా అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. వీరవాసరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సర్పంచి చికిలే మంగతాయారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాత్రల పంపిణీ ప్రారంభించారు. పిహెచ్‌సి పరిధిలో 6080 మాత్రలు పంపిణీ చేసినట్లు సిహెచ్ఒ.దేవదాసు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ శ్రీమన్నారాయణ, హెచ్ఎం జుత్తిగ శ్రీనివాస్, గుండా రామకృష్ణ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

గణపవరం : జాతీయ నులిపురుగుల నిర్మూలనా కార్యక్రమంలో భాగంగా గణపవరం, పిప్పర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో స్థానిక హైస్కూల్, పాఠశాలలు, కాలేజీలలోని విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కమ్యూనిటీ హెల్త్ అధికారులు జాలాదివిల్సన్ బాబు, ఎం.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 97 శాతం పిల్లలకు మాత్రలు అందజేసినట్లు తెలిపారు. స్థానిక డిగ్రీ కాలేజీలోని విద్యార్థులకు కాలేజీ ప్రిన్సిపల్ పి.నిర్మలాకుమారి మాత్రలు అందజేశారు.

ఆచంట : మండలంలోని ఆచంట వేమవరం, వల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నులిపురుగుల నివారణా మాత్రలు పంపిణీ చేశారు. మండలంలో 97 శాతం విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు మింగించినట్లు వైద్యాధికారి వేణుబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఉండి : ప్రతి విద్యార్థి నులిపురుగుల మాత్రలు తీసుకోవడం వల్ల రక్తహీనతలు తగ్గి ఆరోగ్యవంతులవుతారని ఉండి ఎంఎల్ఎ కనుమూరి రఘురామకృష్ణంరాజు అన్నారు. మంగళవారం జాతీయ నులిపురుగుల నిర్మూలనా దినోత్సవం కార్యక్రమంలో భాగంగా స్థానిక ఇండియన్ డిజిటల్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో నిర్వహించిన నులిపురుగు మాత్రలను విద్యార్థులతో మింగించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ అల్బెండజోల్ మాత్రలు మింగడం వల్ల నులిపురుగులు నశించి రక్తహీనత తగ్గుతుందన్నారు. ఉండి, యండగండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని అన్ని పాఠశాలలు, కళాశాలలో 19 సంవత్సరాల లోపు వయస్సు గల 10,649 మంది బాల బాలికలకు నులిపురుగుల నివారణా మాత్రలను అందించడం జరిగిందని పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ బి.సాయి చంద్ర, డాక్టర్ బిన్నీ శామ్యూల్ అన్నారు. సిహెచ్ఒలు కృష్ణకుమార్, రత్నరాజు, పిహెచ్ఎన్ ఇప్సి కుమారి, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.


ఉండి : విద్యార్థికి మాత్రలు వేస్తున్న ఎంఎల్ఎ

ఆకివీడు : పిల్లలు, ప్రతి ఒక్కరూ నులిపురుగుల నివారణకు ముందస్తుగా మందులు వాడి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఎండిఒ శ్రీవాణి విద్యార్థులకు సూచించారు. మండలంలోని 12 సచివాలయాలలో మొత్తం 46 అంగన్వాడీ కేంద్రాలు, 44 స్కూళ్లు, కాలేజీలలో ఈ మందులు పంపిణీ చేసామని తెలిపారు. గ్రామంలోని వేద పాఠశాల విద్యార్థులకు సైతం ఇక్కడ మందులు పంపిణీ చేశారు. మొత్తం 5,751 మంది పిల్లలకు గాను 5,504 మందికి మొత్తం 95.7శాతం అల్బెండజోల్ మాత్రలు మింగించడం జరిగినదన్నారు. గ్రామ సర్పంచి గాలి సామ్రాజ్యం, జయలక్ష్మి, హెచ్ఎం సన్నిధి వెంకటేశ్వరరావు, ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

మొగల్తూరు : నులిపురుగుల నివారణతో పిల్లల్లో ఆరోగ్యం బాగుంటుందని జెడ్‌పిటిసి సభ్యులు తిరుమాని బాపూజీ అన్నారు. మండలంలోని దారి తిప్పలో ఉన్న మండల ప్రాథమిక పాఠశాలలో నులిపురుగుల నివారణా మాత్రల పంపిణీ ప్రారంభించారు. 61 అంగన్వాడీ కేంద్రములు, 70 పాఠశాలలు, 2 కళాశాలల్లో మొత్తం 8,956 పిల్లలకు గాను 8,537 మందికి మాత్రలు పంపిణీ చేసినట్లు వైద్యులు ఒ.దినేష్ కుమార్, కె.లక్ష్మీపార్వతులు తెలిపారు. ఆయా కార్యక్రమల్లో ఎంపిహెచ్ ఇఒ ఎఎస్ఎస్ఎన్.మూర్తి, సిబ్బంది బి.శ్రీనివాసరావు, సావిత్రి ఉన్నారు.


గృహ నిర్మాణాన్ని ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ

కేంద్ర నిధులు దుర్వినియోగం: మంత్రి

భీమవరం టౌన్ : గత ప్రభుత్వం కేంద్రం ద్వారా రాష్ట్రానికి విడుదలైన నిధులను దుర్వినియోగం చేసిందని, జగన్‌ను అడిగితే గాని ఆ లెక్కలు తేలవని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ అన్నారు. మంగళవారం స్థానిక ఏంట్రా కాలవ గట్టు రోడ్లో పైపులు చెరువు వద్దన ప్రధానమంత్రి ఆవాస యోజన పథకంలో భాగంగా నిర్మాణం జరుగుతున్న నివాసాలను ఆయన పరిశీలించారు. ముందుగా పథకంలో భాగంగా పూర్తి అయిన ఇంటిని మంత్రి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో 4 వేల 786 ప్లాట్స్‌కు లేఅవుట్ చేస్తే 2 వేల 869 గృహాలు శాంక్షన్ అయ్యాయని, అయితే ఇక్కడ నివాసం ఉండలేనటువంటి పరిస్థితులు కనబడుతున్నాయని అన్నారు. ఇన్ఫ్రాస్ట్రక్చర్ కోసం కేంద్ర ప్రభుత్వం డబ్బులు ఇచ్చినప్పటికీ ఆ డబ్బులు ఎక్కడ ఖర్చు పెట్టారో తెలియని పరిస్థితి నెలకొందని విమర్శించారు. మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, హౌసింగ్ పిడి పిచ్చియ పాల్గొన్నారు.

చిట్టి చేతులు.. పెద్ద సాయం

ప్రజాశక్తి - ఉండి

చిట్టిచేతులు పెద్ద సాయం చేశాయని ఉండి ఎంఎల్ఎ కనుమూరి రఘురామకృష్ణంరాజు అన్నారు. మంగళవారం ఉండి ఇండియన్ డిజిటల్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ఆధ్వర్యంలో వరద బాధితులకు సాయంగా రూ.లక్ష డిమాండ్ డ్రాఫ్టును ఎంఎల్ఎ కనుమూరి రఘురామకృష్ణంరాజుకు పాఠశాల యాజమాన్యం అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంఎల్ఎ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు ఎదుటి వారికి సాయం చేసే గుణాన్ని నేర్పిన పాఠశాల కరస్పాండెంట్ కలిశెట్టి విజయకృష్ణ, ప్రిన్సిపల్ రజనీ కుమార్‌లకు అభినందనలు తెలిపారు. అనంతరం పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ తమ విద్యార్థులు ఎల్లప్పుడూ ఎదుటి వారికి సాయం చేయడంలో ముందు ఉంటారని, వరద బాధితులకు సాయం అందించడానికి వారికి తల్లిదండ్రులు ఇచ్చిన పాకెట్ మనీని జిల్లా కలెక్టర్ నాగరాణి పిలుపుమేరకు వారు తమ పాఠశాలకు అందించారని, ఈ సందర్భంగా విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉండిలోని కలిదిండి రామచంద్రరాజు జన్మభూమి పార్కు అభివృద్ధికి రూ.25 వేల చెక్కును రఘురామకృష్ణంరాజుకు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కరిమెరక నాగరాజు, వెలివర్రు గ్రామ ఉపసర్పంచి ముదునూరి శ్రీనివాసరాజు, వెలివర్రు పార్టీ అధ్యక్షులు కలిదిండి సిద్ధరాజు, ఉండి గ్రామ పార్టీ అధ్యక్షులు కాగిత బుజ్జి, నాయకులు వనిమా శ్రీనివాస్ పాల్గొన్నారు.


వరద బాధితుల కోసం ఎంఎల్ఎకు విరాళం అందజేస్తున్న విద్యార్థులు

నేత్ర సమస్యలపై అవగాహన

పాలకొల్లు : మాంటిస్సోరి జూనియర్ కాలేజ్ పాలకొల్లులో ఇంటర్ విద్యార్థులకు నేత్ర సమస్యలపై అవగాహన కల్పించే ప్రత్యేక సెమినార్ మంగళవారం నిర్వహించారు. ఈ సెమినార్‌కు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రసిద్ధి చెందిన నేత్ర నిపుణుడు, వరల్డ్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ వెంకట రమణ హాజరయ్యారు. విద్యార్థులకు నేత్ర సంబంధిత సమస్యలతో కూడిన విషయాలు, వాటి నివారణ విధానాల గురించి వివరించారు. ఇన్‌ఛార్జి ఎ.కీర్తన, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయండి

పాలకొల్లు : అమరావతి సచివాలయంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను మంత్రి నిమ్మల రామానాయుడు మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ఆయనను మంత్రి రామానాయుడు కోరారు. గత టిడిపి ప్రభుత్వంలో 50 పడకల ఆసుపత్రిని వందల పడకల స్థాయికి పెంచి నూతన భవన నిర్మాణానికి రూ.12.60 కోట్లు మంజూరు జరిగిందని, ఆ పనులు వైసిపి ప్రభుత్వంలో సవ్యంగా జరగక ఇష్టానుసారంగా చేశారని, మళ్లీ ఈ పనులను రోగులు ప్రజలకు ఉపయోగపడేలా చేయిస్తున్నట్లు వివరించారు. ఈ భవనానికి రెండు అంతస్తుల నిర్మాణ పనులకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని మంత్రి రామానాయుడు కోరారు.

పలుచోట్ల 'స్వచ్ఛతా హి సేవా'

మానవహారంలో పాల్గొన్న ఎంఎల్ఎ నాయకర్

ప్రజాశక్తి - నరసాపురం

ప్లాస్టిక్ వ్యర్థాలను నియంత్రించి తద్వారా పర్యావరణాన్ని కాపాడాలని ఎంఎల్ఎ నాయకర్ అన్నారు. మంగళవారం నరసాపురం పట్టణం, మండలంలోని సీతారామపురం సౌత్ పంచాయతీ గ్రామంలో నిర్వహించిన స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరసాపురం పట్టణం, సీతారామపురం జెడ్‌పిహెచ్ స్కూల్ ఆవరణలో నిర్వహించిన మానవహారంలో పాల్గొన్నారు. సీతారామపురం సౌత్ గ్రామంలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులను ఘనంగా సత్కరించారు. అనంతరం ఎంఎల్ఎ నాయకర్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ పర్యావరణాన్ని కాపాడాలని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని అన్నారు. కాలుష్యం వల్ల పర్యావరణం దెబ్బతింటుందని, కాలుష్య నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ జన్మదినం సందర్భంగా ప్రధాని నరేంద్రమోడీ ప్రవేశ పెట్టిన స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం ఈనెల 17వ తేదీ నుంచి అక్టోబర్ 1వ తేదీ వరకు నిర్వహించబడుతుందని అన్నారు. నరసాపురం బిజెపి కన్వీనర్ మేకల సతీష్, మున్సిపల్ చైర్మన్ బర్రె శ్రీవెంకటరమణ, జెడ్‌పిటిసి బొక్క రాధాకృష్ణ, ఎంపిపి మైలాబత్తుల సోని, సర్పంచి దొండపాటి వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ ఎం.అంజయ్య, కౌన్సిలర్లు తోట అరుణ, బొమ్మిడి సూర్యకుమారి పాల్గొన్నారు.

గణపవరం : స్వచ్ఛత హి కార్యక్రమం సందర్భంగా మంగళవారం స్థానిక పంచాయతీ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. అనంతరం మానవహారం ఏర్పాటు చేశారు. గ్రామంలో ఉన్న చెత్తను తొలగించి పరిశుభ్రంగా చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి మూల అలంకారం, కార్యదర్శి డిఎస్ ఆర్.ప్రసాద్, టిడిపి నాయకులు కూసంపూడి సురేంద్ర కుమార్ రాజు, జనసేన నాయకులు తోటశ్రీను, స్థానిక హైస్కూల్ హెచ్ఎం మూర్తి, సచివాలయ సిబ్బంది, విద్యార్థులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం : గ్రామాల పరిశుభ్రతలో ప్రజల భాగస్వామ్యం అవసరమని ఎంపిపి పొనుకుమాటి శేషులత పిలుపునిచ్చారు. మండలంలోని పడాల గ్రామంలో మంగళవారం స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాన్ని ప్రత్యేక అధికారి ఎం.వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ విశ్వనాథ్ గ్రామంలో అవగాహన కల్పించారు. అనంతరం గ్రామ ప్రజలు, కూటమి నాయకులు, సచివాలయ సిబ్బందితో కలిసి మానవహారంగా ఏర్పడి, స్వచ్ఛత సాధించేందుకు అందరి భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తన్నీడి సాల్మన్ రాజు, కామిశెట్టి ఉమా శంకర్, కామిశెట్టి శ్రీనివాస్, కొత్త ధనరాజు, కుంచె లక్ష్మణరావు, మాజీ ఎంపిటిసి కామిశెట్టి జయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి కె.శ్రీనివాస్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పాలకొల్లు రూరల్ : ఈనెల 17 నుంచి అక్టోబర్ 1 వరకు స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఒ సంఘాని వెంకటేశ్వరరావు తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం, అన్ని విద్యాసంస్థలలో స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించడం, పంచాయతీలలో ర్యాలీలు ఏర్పాటు చేయడంతో పాటు తదితర కార్యక్రమాలు జరుగుతాయన్నారు. స్వచ్ఛతా లక్షిత్ కార్యక్రమంలో భాగంగా నీటి నిల్వలు ఉన్న చోట్లను గుర్తించి బ్లీచింగ్ చల్లడం, ఘనవ్యర్థాలను తరలించడం, డ్రెయినేజి, రహదారులు, విద్యాసంస్థలు, వాణిజ్య సముదాయాల క్లీనింగ్, పబ్లిక్ స్థలాల్లో సుందరీకరణ, తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని మండల వికాశాధికారి సంఘాని వెంకటేశ్వరరావు తెలిపారు.

పెనుమంట్ర : పరిసరాల శుభ్రత, స్వచ్ఛతతోనే గ్రామాలలో సౌభాగ్యం సిద్ధిస్తుందని భట్లమగటూరు గ్రామ సర్పంచి బయ్యే సుగుణమ్మ అన్నారు. మంగళవారం మండలంలోని బట్లమగుటూరు గ్రామంలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో గ్రామ సర్పంచి బయ్యే సుగుణమ్మ, ఉప సర్పంచి లక్ష్మీపతి రాజు, బోర్డు మెంబర్స్, పంచాయతీ సెక్రటరీ సుబ్బలక్ష్మి, పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో ముందుగా గ్రామ సర్పంచి సుగుణమ్మ మొక్కను నాటి గ్రామస్తులందరూ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. జనసేన గ్రామ అధ్యక్షులు బయ్యే బాలాజి, టిడిపి గ్రామ అధ్యక్షులు జంగం చిట్టిబాబు, బిజెపి అధ్యక్షులు పేర్రాజు పాల్గొన్నారు.

తణుకు రూరల్ : గ్రామాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దటంలో ప్రజల భాగస్వామ్యం అవసరం అని ఎంపిడిఒ పి.అలివేలు అన్నారు. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా మండలంలోని వేల్పూరులో ర్యాలీ, మానవహారం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వచ్ఛతా హి సేవా విశిష్టతను వివరించారు. మాజీ ఎఎంసి ఛైర్మన్ చిట్టూరి సునంద, మాజీ వైస్ ఎంపిపి వల్లూరి మోహన్, గ్రామ మాజీ ఉపసర్పంచి రెడ్డి నరేంద్ర ప్రసాద్, డ్వాక్రా ఎపిఎం ఎ.రామకృష్ణ, మండల విస్తరణ అధికారి కోటేశ్వరరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి పి.శ్రీనివాసు, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


నరసాపురం : మానవహారంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ నాయకర్

ఉండి: పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించగలమని ఉండి గ్రామ సర్పంచి కమతం సౌజన్య బెనర్జీ, మహదేవ్ పట్నం గ్రామ సర్పంచి వణిమా నాగ వెంకట సుబ్బలక్ష్మి శ్రీనివాస్ అన్నారు. స్వచ్ఛభారత్ ప్రారంభించి 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం ఉండి, మహదేవపట్నం, కలిసిపూడి, పాములపర్రు గ్రామాలలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా పారిశుధ్యం పై అవగాహన ర్యాలీ నిర్వహించి మానవహారం నిర్వహించారు. ఎంపిడిఒ ఎస్.రవీంద్ర, మండల విస్తరణ అధికారి ఎం.రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఆకివీడు : ప్రతిఒక్కరూ పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని అందులో భాగంగా చెత్తను తొలగించి ఆరోగ్య సంరక్షణకు కృషిచేయాలని వైస్ చైర్‌పర్సన్ పుప్పాల సత్యనారాయణ(వండు) పిలుపునిచ్చారు. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం సందర్భంగా నగర పంచాయతీ ఆధ్వర్యంలో గుమ్ములూరు సెంటర్లో మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. నగర పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మొగల్తూరు : పరిసరాల పరిశుభ్రతతోనే ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉంటారని సర్పంచి పడవల మేరీ సత్యనారాయణ అన్నారు. మంగళవారం మండలంలోని గ్రామాలలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అవగాహన ప్రదర్శన చేశారు. వైస్ ఎంపిపి కైలా సుబ్బారావు, మాజీ జెడ్‌పిటిసి సభ్యులు గుబ్బల నాగరాజు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ క్రీడాదినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - పాలకొల్లు రూరల్

దిగమర్రు జెడ్‌పి పాఠశాలలో తెలుగు భాషాదినోత్సవం, జాతీయ క్రీడాదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు భాషా సామర్థ్యాలు, క్రీడా పోటీలలో విజేతలకు బహుమతులు అందించారు. తెలుగు భాషాభివృద్ధికి విశేష కృషిచేసిన గిడుగురామ్మూర్తి, గురజాడ అప్పారావు, సిపి బ్రౌన్ వేషధారణలతో విద్యార్థులు అలరించారు. కార్యక్రమానికి పాఠశాల హెచ్ఎం కోట శ్రీనివాస్ అధ్యక్షత వహించగా ఉపాధ్యాయులు షేక్ పీర్ సాహెబ్, గొల్లమందల రాజు, సిహెచ్.వీరాస్వామి, వలవల రాజేశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.